ఎంపీటీసీ స్థానాల పునర్విభజన షెడ్యూల్ ఖరారు

కోటగిరి, జనవరి 31: ఉమ్మడి కోటగిరి మండలాల్లో ఎంపీటీసీ స్థానాల పునర్విభజన షెడ్యూల్ ఖరారైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఎంపీటీసీ స్థానాలు ప్రకటించారు. శుక్ర, శనివారాల్లో అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఫిబ్రవరి 1, 2వ తేదీల్లో అభ్యంతరాల పరిశీలన, 3న తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

ఎంపీటీసీ స్థానాలను యథావిధిగా ఉంచాలి

కోటగిరి ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

ఉమ్మడి కోటగిరి మండలంలో పాత ఎంపీటీసీ స్థానాలు, గ్రామాలను యథావిధిగా ఉంచాలని హెగ్డోలి, దోమలెడ్గి, బాకర్‌ఫారం, టాక్లీ గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పొతంగల్ మండలంలో 7 ఎంపీటీసీలు ఉండగా.. ఒక ఎంపీటీసీ స్థానం పెరగడంతో కొన్ని గ్రామాల్లో మార్పులు, చేర్పులు చేయడంపై ఆయా గ్రామాల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత ఎంపీటీసీ స్థానాలను యథావిధిగా ఉంచాలని కోరారు.

కబడ్డీలో ప్రతిభ కనబర్చిన రాంపూర్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి, జనవరి 31 : ముప్కాల్ మండల కేంద్రంలో ఏనుగు దయానంద్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి 25 టీములు పాల్గొనగా.. డిచ్‌పల్లి మండలం రాంపూర్ జడ్పీహెచ్ఎస్ జట్టు ప్రథమస్థానంలో నిలిచినట్లు పీడీ రాము తెలిపారు. విద్యార్థులు మెమెంటోతో పాటు రూ. 10 వేల నగదు బహుమతిని అందుకున్నారని తెలిపారు. విద్యార్థులతోపాటు పీడీని హెచ్ఎం గోవర్ధన్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు శుక్రవారం అభినందించారు.

ట్రస్మా జిల్లా కార్యవర్గ సమావేశం

ఖలీల్‌వాడి, జనవరి 31 : ట్రస్మా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. నూతనంగా నియామకమైన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రమణారావు, కోశాధికారి జయసింహాగౌడ్‌తోపాటు గౌరవ అధ్యక్షులు యాదగిరి, శేఖర్‌రావును సన్మానించారు. విద్యావిధానంలో నూతన మార్పులు, విద్యార్థుల అభివృద్ధికి సలహాలు, సూచనలు అందజేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు మామిడాల మోహన్, ఆనం జనార్దన్, పండ్ల రమేశ్, రమణారావు, నిత్యానందం, అరుణ్, మధు, నర్సింహారావు, ధర్మరాజు, శ్రీనివాస్, నాగరాజు, పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- సుద్దపల్లిలో పాఠశాలల పరిశీలన

సుద్దపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

డిచ్‌పల్లి, జనవరి 31 : పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఉపాధ్యాయులకు సూచించారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, సుద్దులంలోని జడ్పీహెచ్ఎస్‌ను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. సుద్దపల్లిలోని పాఠశాలలో కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, బియ్యం, ఇతర సరుకుల నిల్వలు, స్టాక్‌ను పరిశీలించారు. కూరగాయలను సక్రమంగా నిల్వ ఉంచకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. సుద్దులం జడ్పీహెచ్ఎస్‌లో తాగునీటి వసతి, కిచెన్‌షెడ్ టాయిలెట్స్, క్రీడామైదానం పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు అసంపూర్తిగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్.. వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులు గ్రాండ్‌టెస్ట్ రాస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రభాకర్, మండల పరిషత్ సూపరింటెండెంట్ నివేదిత, ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

జక్రాన్‌పల్లి, జనవరి 31 : రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వైద్య సిబ్బందిని ఆదేశించారు. జక్రాన్‌పల్లి పీహెచ్‌సీని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఇన్‌పేషెంట్ వార్డు, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలు నిల్వ ఉంచిన గదితోపాటు ఇతర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, అందుబాటులో లేని వారి గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులను పలుకరించి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీశ్ కుమార్ తదితరులు ఉన్నారు.

వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

ఖలీల్‌వాడి, జనవరి 31 : నేటి నుంచి ప్రారంభం కానున్న కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ కోరారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పంటలకు గిట్టుబాటు ధరలు, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీల అమలుపై నిర్ణయం తీసుకోవాలని అన్నారు. బోధన్–బీదర్ రైల్వేలైన్ చేపట్టాలని, క్వింటాలు పసుపునకు రూ.15 వేలు చెల్లించేలా చూడాలని కోరారు. సమావేశంలో నాయకులు ఓమయ్య, ముత్యాలు, దేవేందర్, పవన్ పాల్గొన్నారు.

'ఇచ్చిన హామీలను అమలుచేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

డిచ్‌పల్లి, జనవరి 31 : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు తప్ప మిగతా హామీలు అమలుచేయకుండా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు ఇప్పటికైనా అమలుచేయాలని అన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, న్యూడెమోక్రసీ డిచ్‌పల్లి మండల కార్యదర్శి జేపీ గంగాధర్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ, సాయినాథ్, గంగదాస్ పాల్గొన్నారు.

న్యాయవాద పరిషత్ రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 క్యాలెండర్‌ను జిల్లా కోర్టులోని సమావేశపు హాలులో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ ఆవిష్కరించారు. న్యాయవాద పరిషత్ కమిటీ సభ్యులు డి.నరేందర్‌రెడ్డి, దయావార్ నగేశ్, బిట్ల రవి, బండారు కృష్ణానంద్, కిరణ్ కుమార్, భానుచందర్, స్నేహ, లిల్లీ, నరేశ్, న్యాయవాదులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

– వినాయక్‌నగర్, జనవరి 31

విద్యార్థులకు టీషర్ట్‌ల పంపిణీ

దాతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు

ఇందల్వాయి, జనవరి 31 : మండలంలోని తిర్మన్‌పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థిని కలిగోట స్రవంతి 75 టీషర్ట్‌లను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు విజయ్, రాజన్న, రాజు, అనిల్‌కుమార్, సునంద, రత్నకుమారి, వీడీసీ సభ్యులు ప్రభాకర్, శ్రీనివాస్, గిరీశ్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన సీఐకి సన్మానం

సీఐ సత్యప్రసాద్‌ను సన్మానిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

వినాయకనగర్, జనవరి 31 : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎన్ఐబీ (నక్సల్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) విభాగంలో విధులు నిర్వర్తించి, శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యప్రసాద్‌ను అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి శుక్రవారం సత్కరించారు. 40 ఏండ్ల పాటు ఎలాంటి రిమార్క్ లేకుండా సేవలందించినట్లు కొనియాడారు. కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్, ఎస్‌బీఐ శ్రీశైలం, ఆర్ఐ తిరుపతి, షకీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

ఖలీల్‌వాడి, జనవరి 31 : తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఈ –పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా పంచాయతీ అధికారికి శుక్రవారం విన్నవించారు. జిల్లాలో సుమారు 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం నరహరి, అసోసియేషన్ ప్రతినిధులు సురేశ్, సతీశ్, రాజేందర్, రంజిత్, రవి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

సిరికొండ, జనవరి 31 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ఫిజికల్‌సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సిరికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు టెస్ట్‌లో పాల్గొనగా.. ఆదర్శ పాఠశాలకు చెందిన నందిని ప్రథమ స్థానం, యశ్వంత్ ద్వితీయ స్థానం సాధించారని ప్రిన్సిపాల్ రాజేశ్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని సావిత్రి, ఉపాధ్యాయులు అభినందించారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ

కోటగిరి, జనవరి 31 : మండలంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ఏఎన్ఎంలు పాఠశాల విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ తీయించారు. అనంతరం ప్రతిజ్ఞ చేస్తూ అవగాహన కల్పించారు. మండలంలోని ఎత్తొండ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏఎన్ఎం శోభారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సవిత, ఉపాధ్యాయుడు రాజు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీగా నిధులు కేటాయించి ఉన్నత విద్యను ప్రోత్సహించాలి

డిచ్‌పల్లి, జనవరి 31 : రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను, శాస్త్ర సాంకేతిక పరిశోధనలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో భారీ నిధులు కేటాయించాలని టీయూ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షుడు డాక్టర్ పున్నయ్య కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్యుల పదవీ విరమణ వయస్సును పెంచుతూ జీవో విడుదల చేసిన నేపథ్యంలో సీనియర్ ఆచార్యులు, టీయూ వీసీ యాదగిరిరావును కలిసి సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణరెడ్డి, ట్రెజరర్ డాక్టర్ అడికె నాగరాజు, ఆచార్య కనకయ్య, ఆచార్య విద్యావర్ధిని, ఆచార్య అరుణ, డాక్టర్ సాయిలు, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ ఎల్లోసా, డాక్టర్ జమీల్ అహ్మద్, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ శిరీష, డాక్టర్ బోయపాటి సంపత్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

కోటగిరి, జనవరి 31 : రానున్న వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో చందర్ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి తాగునీటి సమస్యపై మాట్లాడారు. గ్రామాల్లో ఇంటి పన్నులు సైతం వసూలు చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

మోస్రా గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

మోస్రా (చందూర్), జనవరి 31 : మోస్రా మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం తహసీల్ కార్యాలయం, జనరల్ ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనులు పరిశీలించారు. వెంకటేశ్వర పౌల్ట్రీఫారం కాలనీవాసులతో మాట్లాడారు. 35 ఏండ్లుగా 25 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పిట్ల రాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, తహసీల్దార్ మారుతి, కార్యదర్శులు శ్రావణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

బాల్కొండ/ ముప్కాల్, జనవరి 31: ఈనెల 4, 5 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఆసంఘం ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు నిఖిల్ కోరారు. కిసాన్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బీరుగొండ సంధ్య, సుజాత, లహరి, సాయి, నవీన్ పాల్గొన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆ సంఘం ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు డి.నిఖిల్, నాయకులు బీరుగొండ, వినయ్, అజయ్, మోహన్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్/ముప్కాల్, జనవరి 31: మోర్తాడ్ తహసీల్దార్‌గా కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ ఆర్మూర్ వెళ్లగా ముప్కాల్ నుంచి కృష్ణ బదిలీపై వచ్చారు. ఆర్మూర్ తహసీల్దార్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన గజానన్ బదిలీ అయ్యారు. ముప్కాల్ తహసీల్దార్‌గా కన్నాజీ గజానన్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్మూర్ నుంచి ఆయన బదిలీపై వచ్చారు.

భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్‌గా గంగాధర్

భీమ్‌గల్, జనవరి 31: మున్సిపల్ కమిషనర్‌గా గోపు గంగాధర్ తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ నిధులు నిర్వహించిన రామకృష్ణ వరంగల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. గతంలో గోపు గంగాధర్ ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్, జనవరి31: ఈనెల 2వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా గర్జన పోస్టర్లను మార్కెట్ యార్డు చైర్మన్ సాయిబాబా గౌడ్‌తోపాటు మాదిగ జిల్లా జేఏసీ ఇన్‌చార్జి భూమన్న శుక్రవారం పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు వినోద్, గంగాధర్, నర్సయ్య, హైమ్మద్, సురేశ్, చందు, శ్రీకాంత్, విజయ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

భారీ ర్యాలీ నిర్వహించిన పోలీస్ శాఖ అధికారులు

ఆర్మూర్‌టౌన్, జనవరి31: రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా పట్టణంలో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ ఆధ్వర్యంలో రవాణా శాఖ సిబ్బంది, పోలీసులు శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని అన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

మోర్తాడ్, జనవరి 31: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద దళిత సంక్షేమ సంఘం నాయకులు గద్దర్ జయంతిని జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లూరి రాజారాం, జాంభవ, మామిడి గంగాధర్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్, జనవరి 31: ప్రపంచ కుష్ఠు వ్యాధి దినం సందర్భంగా మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది విద్యార్థులకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, బాలరాజు, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశవర్కర్లు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు హెచ్ఎం రవీందర్ తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు మాట్లాడుతూ అనారోగ్య సమస్య వస్తే డాక్టర్లకు సంప్రదించాలని కోరారు.

ముగిసిన క్రీడాపోటీలు

క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

ముప్కాల్, జనవరి 31: పారిశ్రామిక వేత్త చిట్టపూర్ వాసి ఏనుగు దయానంద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో రెండు రోజులుగా కొనసాగుతున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేతలకు శుక్రవారం రాత్రి నగదు పురస్కారంతో పాటు బహుమతులను అందజేశారు. (కబడ్డీ) బాలురు ప్రథమంలో సిర్నపల్లి, ద్వితీయ చందూర్ (ఖోఖో)లో బాలురు సంయుక్తంగా పోచంపాడ్, చందూర్ జట్లు నిలిచాయి. తృతీయ ఏంజేపీ ఇందూర్, వాలీబాల్ బాలురు ప్రథమం మగ్గిడి, ద్వితీయం పడగల్, బాలికల విభాగంలో మగ్గిడి ప్రథమ, కలిగోట్ ద్వితీయ, జక్రాన్‌పల్లి తృతీయ స్థానంలో నిలిచాయి. ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎస్సై రజనీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కబడ్డీ గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు రమేశ్, ముప్కాల్ స్పోర్ట్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి భూమిపూజ

మాక్లూర్, జనవరి 31: మండలంలోని మదన్‌పల్లిలో శుక్రవారం శ్రీ శివరామ దీక్షిత అచల గురుపీఠం ఆశ్రమం నిర్మాణానికి గ్రామంలోని శివాలయం వద్ద భూమిపూజ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. దాత మానికేశ్వర్‌రావు, ఆయన కూతుర్లు సుజాత దేశ్‌పాండే, అమర్జా దేశ్‌పాండే ఆశ్రమ నిర్మాణానికి భూమి ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివరామ దీక్షిత అచల పీఠం అధ్యక్షుడు, మదన్‌పల్లి శివరామ అచల పీఠం భక్తులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

నవీపేట, జనవరి 31: మండల కేంద్రంలో వేములపల్లి కిరణ్‌కుమార్ స్మారక కబడ్డీ పోటీలను సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు నరేందర్ ప్రారంభించారు. మండలంలోని 12 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలుకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జన వికాసవేదిక జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి, బోధన్ డివిజన్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, నవోదయ స్కూల్ కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య?

నవీపేట, జనవరి 31: మండల కేంద్రంలోని పోచమ్మ కాలనీకి చెందిన జమ్మయ్య (38) శుక్రవారం రాత్రి యంచ వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాలు.. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో గొడవపడిన సదరు వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి వెళ్లాడు. యంచ వద్ద నది ఒడ్డున నిలిపి ఉంచిన మోటర్ సైకిల్‌ని కుటుంబ సభ్యులు గుర్తించారు. నదిలో దూకి ఆత్మహత్య చేసుకొని ఉంటాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్సై వినయ్ పేర్కొన్నారు. కాగా ఈ వ్యక్తికి ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

'ఫ్రైడే డ్రైడే' నిర్వహించాలి

మోర్తాడ్, జనవరి 31: ప్రతి శుక్రవారం తప్పనిసరిగా గ్రామాల్లో ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్ సూచించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ వెళ్లి ఇల్లుతో పాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

బాల్కొండ, జనవరి 31: ఆయిల్‌పామ్ పంట సాగులు చేసి అధిక లాభాలు పొందవచ్చని డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఉద్యానశాఖ, ప్రీ యునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఆయిల్ పామ్ రైతులకు పంట నిర్వహణపై క్షేత్రస్థాయిలో శిక్షణ సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈనెల రెండో వారం నుంచి వానకాలం వరకు మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని తెలిపారు.

విద్యార్థులకు ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్

మోర్తాడ్, జనవరి 31: మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో, కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. మోర్తాడ్ మండలంలో సుంకెట్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపగా వారికి బహుమతులు అందజేశారు. కమ్మర్‌పల్లిలో కోనాసముందర్ ఉన్నత పాఠశాలకు చెందిన రచిత ప్రథమ, చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన సాదియా ద్వితీయ, కేజీబీవీ పాఠశాలకు చెందిన తనుష్క తృతీయస్థానాల్లో సాధించారు. వీరికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయన్న, ప్రభాకర్, ఫిజిక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణాల పంపిణీ వంద శాతం పూర్తి

బోధన్ రూరల్, జనవరి 31: మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల పంపణీ వంద శాతం పూర్తయినట్లు బోధన్ ఐకేపీ ఏపీఎం వినోద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ మండలంలో మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు 2024–2025 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 38.65 కోట్లు ఉండగా ఆ లక్ష్యాన్ని జనవరిలో 514 సంఘాలకు గాను 38.67 కోట్ల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

ఆర్మూర్‌టౌన్, జనవరి31: మసీదులు, ముస్లింల కబ్రాస్థాన్లను శుభ్రం చేయించాలని, మజీదుల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎంఐఎం నాయకులు కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజుకు శుక్రవారం వారు వినతిపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినది

★ మామిడి రేణుక భర్త: మామిడి వెంకట్రాజం, ఇ.నెం.3-67, గ్రా॥ ఇసాయిపేట్, మం॥ పాల్వంచ, జి॥ కామారెడ్డి నా యొక్క ఒపెన్ ప్లా